


కలకత్తా నగరం. చిత్తరంజన్ ఎవెన్యూలో పదంతస్తులఆకాశ హర్మ్యం. ఎనిమిదో అంతస్థులో తూర్పు దిక్కు నున్న ఎ. సి. కాన్ఫరెన్స్ హాల్ బయట "డోంట్ డిస్టర్బ్ - ఇంపార్టెంట్ కౌన్సిలింగ్ ఇన్ !'' అక్షరాల వెనుక ఎర్రలైటు వెలుగుతోంది గంట క్రిందటి నుండి.

ఆ హాలు బయట కుర్చీలో కూర్చున్న ఆఫీస్ ఎటెండెంట్ ట్రిగ్గర్ నొక్కితే దూసుకపోబోయే బులెట్‌లా స్టిఫ్‌గా ఉన్నాడు.

కాన్ఫరెన్స్ హాల్ ప్రక్క నుండి ఆ చివరున్న లిఫ్ట్ చేరుకోవడాన్కి అంతవరకూ హడావుడిగా దూసికొస్తున్న గుమాస్తాపతులు ఎర్ర లైటుని చూస్తూనే మాటలు మర్చిపోయిన వాళ్లలా, ఫ్రంట్‌లో ఏ చిన్న అలికిడి తోనూ శత్రు పక్షాలకు తమ జాడ తెలీనీయ కూడదన్న పట్టుదలతో చడీ చప్పుడు లేక అడుగులో అడుగు వేసికొంటూ నడిచిపోయే సిపాయిల్లా చల్లగా జారుకుంటున్నారు.

హాల్ లోపల—

ఎయిర్ కండిషన్డ్ హాలే అయినా చెమటలు కారుతూ మాటిమాటికీ కర్చీఫ్‌లతో మొహాలు తుడుచుకుంటూ చీఫ్ ఎడ్మినిస్ట్రేటర్ మాటల్ని ఒక్క అక్షరం తమ చెవిని దాటిపోయినా ప్రాణం పోతుందేమోనన్నంత ఎలర్ట్‌గా కూర్చున్నారు అశుతోష్‌వర్మ, దెవేన్ పటేల్, బిశ్వంబర భాటియా, ప్రతాప్‌రెడ్డి, హర్‌బక్‌సింగ్ బర్డీ.

సి. ఏ. ప్రదీప్త అగర్వాల్ అంతవరకూ చెప్తున్నదాన్ని మధ్యలోనే త్రుంచేసి జోనల్ ఎడ్మినిస్ట్రేటర్ల కేసి ప్రశ్నార్థకంగా చూసేడు.

గాలివాన వెల్సినట్టయింది.

"వాడ్డూయూ సే ??"

వర్మ, రెడ్డి మొహా మొహాలు చూసుకున్నారు.

పటేల్ డైరీ తెర్చి ఏదో తేదీ వెతుక్కుంటున్నాడు.

భాటియా గడ్డం క్రింద చెయ్యి పెట్టి సమాధానం ఆలోచిస్తున్నాడు.

బర్డీ గడ్డం దువ్వుకుని మెల్లగా గొంతు విప్పేడు—

"సి. ఏ. గారి మాటలు సత్యదూరమైనవి కాకపోయినా నాది ఒక్కమాటగా చెప్పాలనుకుంటున్నాను. ఇప్పటివరకూ మన కంపెనీ ఎక్కడా ఏ ఎసైన్‌మెంట్ లోనూ ఫెయిల్ కాలేదు. కాకపోతే, కంపెనీ ప్రారంభించినతొలిదశనాటి ప్రోగ్రెస్ ఈ మధ్య కాలంలో లోపించిందన్న మాట వాస్తవం. కాని, దీనిని ఎడ్మినిస్ట్రేటివ్ ఫెయిల్యూర్‌గా పేర్కొనడం విచారించదగ్గ విషయం...''

భాటియా అందుకున్నాడు వెనువెంటనే—

"వర్కింగ్‌క్లాస్ తెలివి మీరి పోతున్నారు. దళారీలు విపరీతంగా పెరిగిపోతున్నారు. ట్రేడ్‌యూనియన్లు కుక్క గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పూర్వంలా యాజమాన్యం చెప్పినట్టల్లా తలూపే తెలివి తక్కువతనం లేదిప్పుడు. కదిపితే చాలు — ప్రతిఒక్కరూ ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ ఏక్ట్, లేబర్ ఏక్ట్, యునైటెడ్ ఫేక్టరీస్ ఏక్ట్ వర్క్‌మెన్ ప్రివిలైజెస్ ఏక్ట్ అంటూ దండెత్తి వస్తున్నారు.''

పటేల్ డైరీ తెర్చి ఒక పేజీలో ఇండికేటర్ పెట్టి సి. ఏ. ముందు పడేసాడు. దాన్ని చూస్తూనే సి. ఏ. మొహంలో రంగులు మారేయి.

"మిష్టర్ వర్మా— మీ అభిప్రాయమేమిటి ?''

వర్మ గొంతు సవరించుకున్నాడు—

"క్షమించండి సార్; ఇది పోటీ యుగం ! పూర్వం మన కంపెనీ స్థాపించినప్పుడు ఆ కోవకి చెందిన దదొక్కటే. ఈ ఇరవై ఏళ్లలోనూ మనకి పోటీగా మరో పాతిక కంపెనీలు పుట్టుకొచ్చేయి. వర్క్‌మెన్ అసంతృప్తి చెందకుండా వాళ్లెన్నెన్నో ఇన్సెంటివ్‌లు ప్రవేశపెడ్తున్నారు.

మనం మాత్రం ఎప్పుడో వ్రాసికున్న మన కాన్‌స్టిట్యూషన్ ప్రకారమే నడుచుకపోతున్నాం. అందుచేతనే మన ఉద్యోగస్థుల్లో అసంతృప్తి పేరుకపోతోంది.''

"అయితే మీరంటున్నదేమిటి ?''

"మనం మన పద్ధతుల్ని రివ్యూచేసికుంటే

బాగుంటుందనే నా ఉద్దేశం!"

భాటియా కల్పించుకున్నాడు—

"ఈ విషయాన్ని చైర్మన్ వరకూ తీసికెళ్ళి, అక్కడ్నుండి అప్రూవల్ సంపాదించి రివ్యూ కమిషన్ ఏర్పాటు చేయడం, వాళ్ళెప్పుడో రిపోర్ట్ ఇయ్యడం — ఇవన్నీ టైమ్ కిల్లింగ్ మెథడ్స్. ఇప్పుడు ఈ ఉపద్రవాన్ని తప్పుకోవడానికి మనం తక్షణ చర్య తీసికోవాలి మన ఉద్యోగస్థుల్లో. రోజు రోజుకీ పెరుగుతున్న నిరాశని, అసంతృప్తిని దూరం చేసే త్రోవ ఇంకా మిగిలే ఉంది."

"పేరివిజన్??"

"కాదు, బోనస్ !!"

"బోనస్ !? ఇంపాసిబుల్ బోనస్ ఇయ్యడమంటూ ఒక్కసారి మొదలు పెడితే అంటురోగంలా అది అన్ని శాఖలకూ పాకుతుంది. ఇవేళ టెక్నికల్ పర్సనల్, రేపు పర్చేజ్ సెక్షన్, ఎల్లుండి స్టోర్స్, ఆ తర్వాత ఎకౌంట్స్ వాళ్ళు — తామరతంపరలా ఉబుకు పోతుంది బాధ్యం. ఒక్కసారి బోనస్ ఇవ్వడం జరిగితే అదో హక్కులా భావించి ప్రతి సంవత్సరమూ మన పీకలమీద కూచుంటారు."

"క్షమించండి సార్. భాటియా చాలా దూరమాలోచించి ఈ విషయాన్ని తమ దృష్టికి తీసికొచ్చేరు. పూర్తిగా కాకపోయినా కొంతవరకూ నేనూ ఆయనతో ఏకీభవిస్తున్నాను.

మీరన్నట్లు బోనస్ అన్ని జోన్లకూ ఇవ్వాలన్న ప్రసక్తి లేదిక్కడ. మనం ప్రకటించబోయేది ప్రొడక్టివిటీ లింక్డ్ బోనస్. ఏ జోన్ ఎక్కువ ప్రాఫిట్ చూపుతుందో అక్కడి ఉద్యోగస్థులకే బోనస్ లభిస్తుంది. ఇందువల్ల మనని ఎవరూ తప్పు పట్టలేరు కూడా !!"

బర్డ్ కళ్ళు విరుపెక్కాయి. అసహనంగ కుర్చీలో కదిలేడు.

"పటేల్‌గారి మాటల్లో ఉస్పైరిట్ స్పష్టమౌతోంది. ఇంతవరకూ మనది ఏక కుటుంబంగా ఉంటోంది. ఈ సూచనవలన అది ఛిద్రమయ్యే ప్రమాదం ఉంది. అదీకాక పటేల్ తెలివిగా మాట్లాడుతున్నారు. మన కంపెనీ కొచ్చే ఇంజనీరింగ్ వర్క్సులో అధిక శాతం వెస్ట్ జోన్ లోనివే. అక్కడి రాష్ట్రాలు ఇండస్ట్రియల్ ఓరియెంటెడ్. అంచేత అతని జోన్ వాళ్ళకే బోనస్ లభిస్తుంది..."

## పెద్ద కథ ప్రారంభం!

భాటియా చికాగ్గా చూసేడు పటేల్‌ని.

వర్మ సన్నగా నవ్వుకున్నాడు.

"మిస్టర్ రెడ్డీ — ఈ విషయంలో మీ ఉద్దేశమేమిటి ?"

రెడ్డి సాలోచనగా తల పంకించేడు.

"బోనస్— అది ఏరకమైన బోనస్ కానీయండి, ఒక జోన్ ఉద్యోగస్థులకే పరిమితం కావడమన్నది మిగిలిన వారిపట్ల అశనిపాతంలా తగుల్తుంది. —మన లీగల్ ఎడ్వయిజరీ బోర్డు ఇందుకు ఒప్పుకోదు కూడా!

ప్రస్తుతం మనం బోనస్ విషయం మర్చిపోయి ఇతర పద్ధతుల ద్వారా మన కంపెనీ సామర్థ్యం పెంచగలమేమో ఆలోచించాలి."

ప్రదీప్త అగర్వాల్ రెడ్డి మాటల్ని ఎప్రీషియేట్ చేసినట్టు చూసేడు.

అయిదు నిమిషాలపాటు ప్రళయప్రశాంతత.

అక్కడ కూచున్న ఆరుగురిలోనూ అంతరంగ మథనం సాగుతోంది.

వాళ్ళు తీసికోబోయే నిర్ణయం పట్ల కంపెనీలో పనిచేస్తున్న లక్షలాది కార్మిక జీవితాలు ఆధారపడి ఉన్నాయి.

పాము చావకూడదు—కర్ర విరక్కూడదు!!

తమ నిర్ణయంలో కించిత్తు లోపం కనిపించినా కార్మికుల్లో అశాంతి చెలరేగుతుంది దావానలంలా.

వెనువెంటనే ధర్నాలు, సమ్మెలు—

ట్రిబునల్స్, పొలిటీషియన్స్—

పోలీసులు, లాఠీ చార్జీలు!!

కంపెనీ స్థాపించి ఇరవై సంవత్సరాలైనా ఇటువంటి సమస్య ఎదురు కాలేదెప్పుడూ.

యజమానులకు, కార్మికులకు మధ్య సామరస్యభావంతో ఎంతటి కష్టతరమైన ప్రాజెక్టయినా నిర్దుష్టకాలంలో అత్యున్నత ప్రమాణంలో పూర్తి కాబడింది.

ఇప్పుడిప్పుడే, మెరుగుపడని తమ జీవితాల పట్ల కార్మికుల్లో అసంతృప్తి చోటు చేసికుంది. దీనికితోడు మిగిలిన కంపెనీలు చూపే ఆకర్షణల ప్రలోభం.

చాలమంది ఇతర కంపెనీల్లో చేరిపోయే ఉద్దేశం కనపరుస్తున్నారు. ఇప్పటికే ఎన్నో అప్లికేషన్లు చేరుకున్నాయి. దశలవారీగా తమ కంపెనీ నుండి విడిపోయే ఘట్టం ప్రారంభమయింది

అందుకే ఈ తక్షణ సమావేశం ఏర్పాటు చేయబడింది.

గడియారం తొమ్మిది గంటలు కొట్టేసరికి సి. ఏ. ప్రదీప్త అగర్వాల్ ఉలిక్కిపడ్డాడు.

"లెటజ్ ఎడ్జర్న్ ద మీటింగ్. రేపు మార్నింగ్ సెషన్లో మీ అభిప్రాయాలు వ్రాయ్యాలి. ఆమోద యోగ్యమైన దాన్ని చైర్మన్‌కి కన్వే చేస్తాను. విష్ యూ ఆల్ గుడ్‌నైట్..."

"గుడ్‌నైట్ సర్..."

* * *

కంపెనీ వర్క్‌షాప్‌కి ఇరవై మీటర్ల



శ్రీటెక్స్
ఫ్యాబ్రిక్స్
ఇంటింటి
అవసరాలకు...
ఇంటిల్లిపాది
ఆనందానికి...

శ్రీటెక్స్
దుప్పట్లు
శ్రీటెక్స్
తువ్వాళ్ళు
శ్రీటెక్స్
ఫర్నిషింగ్స్

అందానికి...
ఆకర్షణకి...
మన్నికకు...నమ్మికకు
మేలైన రంగులకు
వాడండి!

SreeTEX® SALEM

ఉత్పత్తిదారులు:
ఓ.జి. టెక్స్‌టైల్స్
(ప్రై) లిమిటెడ్.
సేలం-636006

## చెక్ మేట్

దూరంలో విస్తరించుకున్న గంగరావి చెట్టు మొదట్లో కలకలలాడుతూ తంబి టీ దుకాణం.

షిఫ్ట్ ముగిసిన వర్కరు బిలబిలమంటూ చేరుకున్నారక్కడికి.

తిరుముగం పిళ్లై కోపంతో ఉడికి పోతున్నాడు.

పిడికిలి బిగుసుకుంది.

కళ్ళు నిప్పుకణికల్లా భగ భగ మండుతున్నాయి

విక్టర్, పిళ్లై ప్రక్కన చేరేడు.

"అసలింతకీ జరిగినదేమిటి భాయ్?"

పిళ్లై కాండ్రించి ఉమ్మేడు.

"రోజూ జరుగుతున్న భాగోతమే. ఫోర్‌మెన్ కెందుకో మొదట్నుంచి నేనంటే పడడంలేదు. గాను గెద్దులా ఎంత చాకిరీ చేస్తున్నా నా పనిలో ఏదో లోపం వెతకడమే అతని పని!"

విక్టర్ తలూపుతున్నాడు జనాంతికంగా.

"ఈ దొంగనాయాళ్ళకి అధికారంలో ఉన్నంతసేపూ కళ్ళు నెత్తిమీద నుంటాయి. వీడిక్రింద ఈ కంపెనీలో పని చేయడం నావల్ల కావడంలేదు విక్టర్ భాయ్! ఒక్కోసారి వాడ్ని మర్డర్ చేద్దామన్నంత ఆవేశం పుట్టుకొస్తుంటుంది. కానీ ఏమీ చేయలేని అశక్తత..."

"ఈసమస్యకి పరిష్కారం లేదంటావా?"

"ఉంది. ఈ యూనిట్ నుండి వాడైనా బదిలీ కావాలి, నేనైనా బదిలీ కాబడాలి..."

"ఈ విషయాన్ని యూనియన్‌కి తీసికెళ్దామంటావా?"

"ఒద్దు. యూనియన్ ఇలాటి చిన్న సమస్యలని పట్టించుకోదు. నేనే నిర్ణయించుకున్నాను. రేపు ప్రాజెక్ట్ ఇంజనీర్‌తో కలిసి జరుగుతున్నదంతా తెలియచెప్తాను. నన్ను వేరే యూనిట్‌కి బదిలీ చెయ్యమని..."

విక్టర్ మరేం మాట్లాడలేదు.

సైరన్ కూత పెట్టింది చెవులు పగిలిపోయేలా.

"తొమ్మిది గంటలయింది భాయ్. రేపు మళ్లీ సెకండ్ షిఫ్ట్ నాకు..." పిళ్లై లేచి వెళ్లిపోయాడు

* * *

దయానిధి వ్రాసిన ఉత్తరాన్ని మరోసారి చదువుకున్నాడు కాంతారావ్. ఆ ఉత్తరం చూస్తున్నకొద్దీ గుండెలోంచి ఆవేశం ఎగదన్నుకొస్తోంది.

మనసంతా వెలితిగా అయింది.

ఇప్పటి తన బ్రతుక్కి అర్థం తెలియకుండా పోయింది

టేబిల్‌మీద ఫేన్ గాలికి రెపరెప లాడుతున్న కాగితాలు తనలో కోటి ఆశల్ని రేకెత్తిస్తున్నాయ్.

రేపటి జీవితాన్ని వర్ణచిత్రంలా ప్రదర్శిస్తున్నాయి.

ఆశల వెనుక లీలగా కదులాడుతూ ఆందోళన.

ఏ నిర్ణయమూ తీసికోలేని అశక్తతతో కాంతారావ్ మనసు కకావికలమయింది.

అదే సమయంలో—

శ్యామల భర్త వద్దకు నడిచింది.

"ఎక్కడ్నుంచి వచ్చిందండీ ఉత్తరం?"

కాంతారావ్ తలెత్తి చూసేడు.

మెదడులో తళుక్కున మెర్సిందో ఊహ.

"శ్యామూ—ఇవిగో ఇవి నా రెండువేళ్లు!! కళ్ళు మూసికుని ఇందులో ఏదో ఒకదాన్ని ముట్టుకో. నీ స్పర్శమీద నా నిర్ణయం ఆధారపడి ఉంది."

కాంతారావ్‌వైపు చిత్రంగా చూసిందామె.

"ఏమిటో— మిమ్మల్ని అంతగా కలవరపెట్టే విషమ సమస్య?"

"ముందు వేళ్లు ముట్టుకో, తర్వాత తీరిగ్గా చెప్తాగానీ..."

శ్యామల కళ్ళుమూసికుని ఒకవేలు ముట్టుకుంది.

కళ్ళు విప్పేసరికి భర్త వెనుకటి ఉత్సాహాన్ని కోల్పోయి మొదలంటూ వాడిపోతున్న గులాబీ మొక్కలా కనిపించేసరికి తత్తరబడింది.

"చంపేసేవ్ శ్యామూ! అనుకున్నదంతా

పై వారమే!

ఇంద్రసింహాసనం

ఆనందారామం

సీరియల్

ఆస్పైట్, ఈ బ్రతుక్కి మోక్షం లేదు.''
భర్త ప్రక్కన మరో కుర్చీలో కూలబడిం దామె.

''గంట క్రిందటి నుండి కనిపెడుతున్నాను. ఆ ఉత్తరాన్ని ఇప్పటికి వందసార్లయినా చదివి ఉంటారు. ఎక్కడ్నుండి వచ్చిందంటే జవాబివ్వరు, మీ మనసులో ఏం దాగి ఉందో నేనెలా తెల్సుకోగలను ?''

టేబిల్ మీద పడేసిన కాగితాలు ఆమె చేతి కిచ్చేడు కాంతారావ్.

''దయానిధి ఉత్తరం వ్రాసేడు బరిమెల నుండి. ఈ కంపెనీ విడిచి వెళ్ళేక అతని జీవితం మెరుగులు దిద్దుకుందట. నన్నూ ఆ కంపెనీలో చేరమంటూ దరఖాస్తు



కాగితాలు పంపించేడు. కానీ, ఆదిలోనే హంస పాదులా నా కలలన్నీ ధ్వంసం చేసేన్ నువ్వు...''

భర్త మనస్సు అవగత మయింది.

తిరునాళ్ళలో త్రోవ తప్పిన కుర్రాడిలా కన్పించేడతను ఆమె కళ్ళకు.

''ఏం, ఇప్పుడు మీరు చేస్తున్న ఉద్యోగానికి ఏం తక్కువయిందని? మీకు ఉద్యోగస్థునిగా జన్మనిచ్చింది ఈ కంపెనీ. మీ భవిష్యత్తు నందనవనంలా రూపు దిద్దుకున్నది ఈ కంపెనీ చల్లని నీడలోనే!

ఈ క్షణాన మరే కంపెనీయో ఇంతకన్నా ఎక్కువ జీతం ఇవ్వమన్నట్టు ప్రకటించవచ్చు. ఇంతకన్నా ఎన్నో ఆకర్షణలతో మిమ్మల్ని ప్రలోభ పెట్టవచ్చు అంత మాత్రాన మీ వ్యక్తిత్వాన్ని కించపరచుకునేలా మరోకంపెనీకి తరలిపోదామన్న దురూహ మీలో ఎలా మొలకెత్తింది?''

కాంతారావు చప్పట్లు కొట్టేడు.

''అమ్మ మా ప్రాజెక్ట్ ఇంజనీర్ లా మాట్లాడేవు శ్యామూ! తన ఉన్నతి కోసం మనిషి కొన్ని కట్టుబాట్లని త్రుంచుకోవడమన్నది ఈ ప్రపంచానికి క్రొత్త విషయమేమీ కాదు ఈ కంపెనీలోకన్నా మరేకంపెనీలో నైనా మన జీవితం కొత్త పుంతలు త్రొక్కుతుందన్న తియ్యని నిజం నన్ని పనికి ప్రోత్స



Jupiter/363

# నీ లో నే

నడిచే పాదం
సర్వన నియమం
మూసిన కన్ను
ముక్తికి మార్గం
పీల్చే ఊపిరి
ప్రాణ సమానం
దేహం సాగుకు
రక్తం కావాలి
పవిత్రాత్మ కొరకు
దేహం ఒక గుడి
మలినాలెప్పుడూ
త్రోయును బయటకు
రోదసి చీకటి
తిరిగే మిణుగురులు
పరమాత్మ కొరకై
తిరిగే ఆత్మలు.

— పోతుకూచి సాంబశివరావ్

---

హించింది— తప్పంటావా ?''

"ముమ్మాటికీ తప్పేనంటాను."

"ఎలా ?"

"జీవితపు చివరి క్షణాల వరకూ నిలకడ కోసమే అన్వేషించుక పోవడం అర్థంలేనిదంటాను. ఉన్న జీవితంతో తృప్తిపడగలిగితే, లేని దానిని గురించిన ఆరాటం మనిషిని దరి చేరబోదంటాను."

"కానీ ఈ కంపెనీ నా సేవకి ప్రతిఫలంగా నా కిస్తున్న దేమిటి ? నా కళ్ల ముందే నా కన్నా అనర్హులు అందల మెక్కుతుంటే వాళ్ళ ఔన్నత్యానికి చప్పట్లు కొట్టే తెలివి తక్కువతనం గానీ, సహనంగానీ నాలో లేవు..."

"అర్హత, అనర్హత నిర్ణయించేది పై అధికారులు. ఎందుకో ఈ కంపెనీలోనే మన జీవితం పుష్పించబోతుందన్న భద్రతాభావం నాలో ఏర్పడింది.

ఈరోజు ఏవో క్రొత్త మోజులతో మరో గూటికి ఎగిరిపోదామంటే మీ మాట కాదనే ధైర్యం లేదు నాకు. కానీ, మనిషి జీవితంలో పశ్చాత్తాపపడే దుస్థితికి దిగజారకూడదు. సెల్ఫ్‌పిటీ అస్థిత్వాన్ని మ్రింగేస్తుంది— తరువాత మీ ఇష్టం !"

శ్యామల బెడ్‌రూమ్ వైపు వెళ్ళిపోయిన అరగంటవరకూ కాంతారావ్ మనసు గాలి పడగలా కొట్టుమిట్టాడుతోంది.

"సెల్ఫ్‌పిటీ అస్థిత్వాన్ని మ్రింగేస్తుంది.."

శ్యామల మాటలు తరంగాల్లా చెదురుతున్నాయి గుండెల్లో.

మరోవైపు దయావిధి చూపుతున్న ఆకర్షణ.

కాంతారావ్ ఆలోచనలు తెగేయి చివర్లు.

టేబిల్‌మీద కాగితాన్ని పర్రున చింపేసాడు మధ్యగా.

కిటికీలోంచి విసిరి వెయ్యబడ్డ కాగితం ముక్కలు తేలిపోయిన సమస్యల్లా గాలిలో ఈదుతున్నాయి

సైరన్ కూసింది కర్ణకఠోరంగా.

కాంతారావ్ వాచీ చూసికున్నాడు.

అప్పుడు సరిగ్గా తొమ్మిది గంటలయింది.

* * *

ప్రతాపరెడ్డి వ్రాసికొచ్చిన పరిష్కారాన్ని ఆమూలాగ్రం చదివి హర్షం వ్యక్తపరిచేరు అగర్వాల్.

వెను వెంటనే మిగిలినవాళ్ళు దాన్ని చదివి తృప్తిగా తల పంకించేరు.

"గాడ్ సెంట్ థాట్ మిష్టర్ రెడ్డి ! ఇంత జటిలమైన సమస్యకి ఇంత తేలిగ్గా పరిష్కారం చూపి మన కంపెనీ పరువు నిలబెట్టేరు. మరోగంటలో ఈ విషయాన్ని చైర్మన్‌కి నచ్చచెప్పి మీకు కమెండేషన్ వచ్చేలా చేస్తాను."

"థాంక్యూ సర్..."

"బైదిబై. ఈ పరిష్కారం అందరికీ ఆమోదయోగ్యమైనదిగా తలచి ఈరోజే ఆర్డర్స్ ఇష్యూచేయిస్తాను. మీలో ఎవరికైనా ఏ అభ్యంతరమున్నా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను."

ఎవరూ అడ్డు చెప్పలేదు.

"ఎదురయ్యే ప్రతి సమస్యకీ పరిష్కారం ఎప్పుడో నిర్దేశింపబడే ఉంటుంది సర్. ఎటొచ్చీ మనిషి తన మేధస్సు నుపయోగించి దాన్ని వెతుక్కోవాలి" అన్నాడు పటేల్.

వర్మ సంభాషణ పొడిగించేడు.

"అయితే ఇటువంటి సమస్య, దీని పరిష్కారమూ ఇంతకుముందే చరిత్ర పుటల్లో నిక్షిప్తమయ్యే యంటారా?"

"అది రెడ్డిసాబే చెప్పాలి..." అన్నాడు బర్డీ.

వాతావరణం తేలిక పడింది.

రెడ్డి మెల్లగా చెప్తున్నాడు.

"నిజమే. ఈ సమస్య ఈనాటిది కాదు దీని పరిష్కారమూ ఈ శతాబ్దానికి క్రొత్తదేమీ కాదు.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో నాజీ దౌష్ట్యానికి, దురాగతానికి ఆహుతయిన ఎన్నో దేశాల్లో సోవియట్ రష్యా మొదటిది. దశాబ్దాల తరబడి వాళ్లు నిర్మించుకున్న ఫేక్టరీలు, నాగరిక చిహ్నాలు మట్టిలో కలిసిపోయిన దప్పుడే. వాళ్ళు నిరాశలో కృంగిపోలేదు. నూతనోత్సాహంతో, ఇనుమడించిన పట్టుదలతో నేలమట్టమయిన తమ పురాతన వైభవాన్ని కొద్ది కాలంలోనే పునరుద్ధరించుకున్నారు.

ఆ సమయంలోనే కామ్రేడ్ బ్రెజ్నెవ్ తదితరులు ఇదే పద్ధతిని అవలంబించి తమ దేశ ప్రగతికి బాటలు వేసికో గలిగేరు.

మనిషి మనసు అతి సున్నిత మయినది, అతి చిత్రమయినది.

వేయి బహుమతులు ఈయలేని తృప్తిని ఒక్క మంచి మాట ఈయగలదు. ఆత్మన్యూనతతో నలిగిపోయే వ్యక్తికి ఒక చల్లని మాట ఉద్దీపన కాగలదు.

ఇప్పుడు నేను సూచించిన పరిష్కారం ఆ సూత్రం మీదనే ఆధారపడి వుంది..."

(ముగింపు పై వారం)

## టేప్ లెక్చర్‌లు !

పశ్చిమ జర్మనీలోని కోలోన్ విశ్వవిద్యాలయంలో మెడికల్ కాలేజి విద్యార్థులకు, కేసెట్ లెక్చర్లను వినిపిస్తున్నారు. 1976 లో ప్రవేశ పెట్టిన యీ పద్ధతి విద్యార్థులకు ఎంతో వుపయోగకరంగా వుంది. విద్యార్థులు వారి ప్రతిభ ననుసరించి కావలసినంత వేగంతో వీటిని వినవచ్చు. ఒక లెక్చర్ కోర్సులో 16 కేసెట్లను వినవలసి వుంటుంది. ఒక్కొక్కటి నాలుగు గంటలసేపు వుంటుంది. వీటిలో సందేహాలేమైనా వస్తే, ట్యూటర్‌ను సంప్రదించవచ్చు. వీరి అభివృద్ధిని పరీక్షించేందుకు కంప్యూటర్లు వున్నాయి. అంతేగాక ఆపరేషన్లను కూడా తెరపై చూపించే ఏర్పాటు చేశారు.

# చెక్‌మేట్

కన్నేపల్లి కామేశ్వరి



(గత సంచిక తరువాయి)

కమ్యూనిటీ హాలు కిటకిటలాడి పోతోంది.

నిర్జీవ వాతావరణంలో యంత్రాల నిరంతర రణగొణ ధ్వనుల నడుమ, కంపెనీ వాళ్ళ షిఫ్ట్‌ల వేన్‌ల రొద, డీసెల్ పొగ, వర్కర్ల పై అధికారుల అజమాయిషీ, అధికారుల పై కార్మికుల ఉక్రోషం, గంటగంటకీ సైరన్ మోత— బతుకంతా రొటీన్‌గా, మొనాటనస్‌గా సాగిపోయే ఆ కంపెనీ ఉద్యోగస్థులకది పర్వదినం.

అటువంటి సమావేశం కంపెనీ పుట్టుక నుండి అదే మొదలు.

జోనల్ ఎడ్మినిస్ట్రేటర్ ప్రతాపరెడ్డిగారు హైదరాబాద్ నుండి విచ్చేస్తున్నారట.

వర్గ బేధం లేక అందరూ కలసికట్టుగా కూచున్నారు.

కాలనీ అంతా దాదాపు అక్కడే వుంది.

అనుకున్న సమయానికి ముందే ప్రాజెక్ట్ ఇంజనీర్, జడ్. ఏ. రెడ్డిగారు, మిగిలిన ఆఫీసర్లు అక్కడికి చేరుకున్నారు.

ప్రాజెక్ట్ ఇంజనీర్ రాఘవేంద్రన్ సభ ప్రారంభించేరు.

"లేడీస్ అండ జెంటిల్మెన. ఇది మన కంపెనీ చరిత్రలోనే మహత్తర దినం. ఇటువంటి దినాలు సంవత్సరానికి మూడుసార్లు మూడు సీజన్లలోనూ మీతో పంచుకోగలమని హామీ ఇస్తున్నాను.

మీ యావన్మంది నిరంతర కృషి వలన మన కంపెనీ ఎస్సైన్‌మెంట్‌లన్నీ నిర్ణీత కాలానికంటే ముందుగనే సంతృప్తికరంగా పూర్తవుతూ వస్తున్నందుకు కంపెనీ తరపున మీకు కృతజ్ఞత అందచేస్తున్నాను. ఇరవై ఏళ్ళ ఈ కంపెనీ పురోగమనానికి సారథ్యం వహించినది మీరే.

ఇదే స్పిరిట్‌తో ఇకపై కూడా కంపెనీ ప్రగతికి పాటు పడగలరని విశ్వసిస్తున్నాను. ఇకపోతే, ఈ నెల నుండి మన కంపెనీ క్రొత్తగా రూపొందించిన పథకాన్ని వివరిస్తాను.

ఒక్కో సీజన్‌లోనూ అన్ని శాఖల్లోనూ అత్యంత నైపుణ్యాన్ని, బుద్ధికుశలతని చూపి చెప్పుకోదగ్గ ప్రగతికి కారకులైన ప్రజ్ఞావంతులెవరైనా సరే, వారికి వెంటనే ప్రమోషన్ ఈయవలసిందిగా హైకమాండ్ ఆదేశమయింది. ఈ ప్రమోషన్‌లకి సర్వీస్ సీనియారిటీతో సంబంధం లేదు. ప్రమోషన్ ఈయలేని దశలో రెండు ఎడ్వాన్స్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయబోతున్నాం!"

హాల్ మార్మోగిపోయింది చప్పట్లతో.

చప్పట్లు సద్దుమణిగేకా రాఘవేంద్రన్ మళ్ళీ కొనసాగించేరు.

"ఈ సీజన్ విజేతల ఎంపిక ఈసరికే పూర్తయింది. ఈ సమావేశానికి హాజరైన మీలోనే అత్యంత ప్రతిభాశాలురున్నారు. మన జడ్. ఏ. గారు వారిని స్వయాన సత్కరిస్తారీ వేదిక మీద.

ఈనాటి విజేత మీ ప్రక్కనున్నతను కావచ్చును. కానీ రేపటి విజేత మీరే ఎందుక్కాకూడదు? ఇది కేవలం లాటరీలోలా అదృష్టానికి పరీక్ష కాక మీలో కార్యనిరతకి కంపెనీ ఇచ్చుకునే ప్రశంస.

ఇప్పుడు విజేతల పేర్లు వినిపిస్తాను..."

శ్రోతలు ఉక్కిరి బిక్కిరయ్యేరు ఈ అనూహ్య సంఘటనకి.

ఊహాగానాలు మొదలయ్యేయి.

వేదిక మీదికి ఆహ్వానింపబడే విజేతలెవరైయ్యుంటారా! నన్న ఉత్కంఠతో ఆడా, మగా అంతా సావధానులై చూస్తున్నారు.

మెడికల్, ఇంజనీరింగ్ ఎం(ట్రన్స్)
పరీక్షలకు సీట్లు
ముందుగా రిజర్వు
చేసుకోమని విజ్ఞప్తి.
ఏప్రిల్ 30 వరకు గడువు. ఆ తర్వాత
స్వయంగా. వెంటనే ఒక కారు వ్రాయండి
రవి కళాశాల,
బ్రాడీపేట, గుంటూరు-2
C. V. N. ధన్, M A

ఇంకా పొడుగు ఎదగండి
2"—8"

నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి. ఆరోగ్యవంతులు అవండి. స్త్రీ, పురుషులకు ఎల్ల రకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి వింతమాత్రం లేదు. వివరములు హిందీలోగాని, తెలుగులోగాని ఉచితం.
NEW C. T. HOSPITAL
806. Mukerjie Nagr, DELHI - 9.

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం
దురభ్యాసములకు-లాలీనైటు,
దాంపత్యసౌఖ్యంపొందలేనివారికి
హెర్నియా, చర్మవ్యాధులకు
పోష్టుద్వారా వరిబీజం(బుడ్డ)
ఇస్నోఫిలియా ఉబ్బసం(దమ్ము)
జీర్ణాశయ(గ్యాస్ట్రిక్) మూత్ర,స్త్రీల
వ్యాధులకు ఆపరేషన్ లేకుండా
చికిత్స చేయబడును. -రండి
డా॥ దేవర
5/1 బ్రాడీపేట, గుంటూరు. A. P.

# చెక్ మేట్

ప్రతి కార్మిక హృదయమూ కొట్టు కుంటోంది వడివడిగా. జీవితం ఒక్కసారి మలుపు తిరగబోతున్నట్లు వెన్నుముక జలదరిస్తోంది సూది పడినా వినిపించేటంత నిశ్శబ్దం.

రాఘవేంద్రన్ తృప్తిగా తల పంకించి కాగితం తీసేరు జేబులోంచి

"ఫేబ్రికేషన్ వింగ్ - శ్రీ తిరుముగం పిళ్లై వేదిక మీదికి రావలసిందిగా ఆహ్వానిస్తున్నాను."

చప్పట్లు, కేకలు.

వలభై ఏడేళ్ల పిళ్లై ఒక్క క్షణం చేతనావస్థ కోల్పోయి, మరేదో లోకం నుండి ఊడిపడ్డ వాడిలా తూలుతూ వేదిక వైపు నడుస్తున్నాడు మిగిలిన వాళ్ళు అతన్ని మెచ్చుకోలుగా చూస్తూ త్రోవ విడిచి పెడుతున్నారు.

పిళ్లై చేసిన ఘనకార్యాన్ని వేదికమీద వర్ణిస్తున్నారు ప్రాజెక్ట్ ఇంజనీర్.

"ఎరక్షన్ వింగ్ నుండి - శ్రీ టి. వి. కాంతారావ్"

కాంతారావ్ స్తబ్ధుడై పోయాడు.

రెండు నిమిషాల పాటు గుండె కొట్టు కోవడం మర్చిపోయింది.

ఆరాధనా పూర్వకంగా భర్త వైపు చూస్తోంది శ్యామల.

మరో రెండు వింగ్‌ల్లోంచి మరోఇద్దరికి బహుమతి లభించింది.

అంత్యోపన్యాసంలో ప్రతాపరెడ్డి వివరించేరు.

"మీలో దాగివున్న ప్రతిభని, కార్యదక్షతని గుర్తించి కంపెనీ మీ కిస్తున్న ఈ చిన్ని కానుకను హృదయపూర్వకంగా స్వీకరించేరని విశ్వసిస్తున్నాను. ఈనాటి బహుమతి రానందుకు ఏ మాత్రం నిరాశ చెందక రేపటి బహుమతి కోసం ఎదురు చూడమని విజ్ఞప్తి చేస్తున్నాను.

కంపెనీకి మీరు కన్న బిడ్డల్లాంటి వారు. తెలిసీ తెలియక తల్లిదండ్రులు మీ పట్ల కఠినంగా ప్రవర్తించినా ఎదురుతిరిగే మన స్తత్వంలేని భారతీయరక్తం మనందరిలోనూ వుండాలని కాంక్షిస్తున్నాను. జైహింద్!!"

సాంస్కృతిక కార్యకలాపాల అనంతరం సభ ముగిసింది.

"గురుమూర్తి ఈర్ష్యతో ఉడికిపోతు న్నాడు శ్యామూ!"

"ఎందుకట ?"

"వాడు నా కన్నా సీనియర్ ఈ ప్రమోషన్ కోసమని రెండు సంవత్సరాలుగా వాడు కంటున్న కలలు కల్లలైనందుకు, వాడు కట్టుకున్న గాలిమేడలు మొదలంటా కూలి పోయినందుకు..."

"సహజమే మరి."

"అవునే. నువ్వెప్పుడు నన్ను సపోర్ట్ చేసేవ్ గనుక! లోకమంతటా నీకు మంచి తనమే కన్పిస్తుంది- ఒక్క నాలో తప్పించి."

"అవునండీ; ఎదుటి వారిలో తప్పులు వెతికే శ్రమ మనసుకి కలిగిస్తే, కొన్నాళ్ళకి మనం చేస్తున్నది తప్పో, ఒప్పో తెలియని దీన స్థితిలోకి జారుకుంటాం."

"పుట్టుకొచ్చిందండీ ప్రవక్త! నీతో మాట్లాడ్డానికే భయం వేస్తుంటుంది శ్యామూ తనకన్నా తెలివైన భార్యని భరిం చడం కష్టమని భర్తృహరి కాబోలు ఉవా చించేడు. ఏడిచే వాళ్ళను ఏడ్వనీ శ్యామూ... వాడి సంగతి మనకెందుకు గానీ, ఇదిగో ఇటు చూడు."

డైరీ తెరచి ఆ రోజు వ్రాసుకున్న దాన్ని ఆమెకు చూపించేడు కాంతారావ్.

చివరివరకూ చదివి తేలిగ్గా నిట్టూర్చింది శ్యామల.

ఆమె కళ్లల్లోకి సూటిగా చూస్తున్నా డతను.

* * *

"అదృష్టవంతుడివి భాయ్! కలలో కూడా ఊహించని విధంగా ప్రమోషన్ కొట్టేసేవ్. ఇప్పుడు మీ ఫోర్‌మన్ బాధ తప్పింది నీకు. కంపెనీ క్రొత్త నిర్ణయం నీ జీవితాన్ని ఏదితమైన మలుపు తిప్పింది. ఎక్కడ వర్కర్‌గా పని చేసేవో అక్కడే ఫోర్‌మెన్ కావడం నిజంగా అదృష్టం." అన్నాడు నిక్సర్ టీ చప్పరిస్తూ.

పిళ్లై నలుదిక్కులా పరికించి చూసేడు. రహస్యం చెప్తున్నట్లు గొంతు తగ్గించేడు.

"ఇది అదృష్టమో, దురదృష్టమో అర్థం కావడంలేదు భాయ్! మనలోవాడే కదాని ధీమాతో సరిగ్గా పనిచెయ్యని వర్కర్లని కసిరికొట్టాల్సి వస్తోందిప్పుడు. నిన్నటి వరకూ నాళ్లతోపాటే పాత ఫోర్‌మేన్‌ని దుమ్మెత్తిపోసిన నేను, ఈ క్షణాన క్రొత్త

హోదాలో వాళ్ళని కంట్రోల్ చేయాల్సి రావడం నరకంలా అనిపిస్తోంది.''

విక్టర్ జాలిగా చూసేడు పిళ్ళై వైపు.

''అది సహజమే పిళ్ళై భాయ్ నీ హృదయం సున్నితమయినది కాబట్టి నువ్వంతగా బాధ పడుతున్నావ్. పని రాబట్టుకోవాలంటే అధికారం చెలాయించక తప్పదు.''

పిళ్ళై ఏడ్వలేక నవ్వుతున్నట్టు మళ్ళీ చెప్పేడు.

''క్రొత్త పోస్టుకన్నా పాత పోస్టే బాగుండేది భాయ్ అప్పట్లో బోలెడంత ఓవర్‌టైమ్ దొరికేది. ఇప్పుడు వాళ్ళ ఓవర్‌టైమ్‌ని రికమెండ్ చెయ్యాల్సిన గాడిద చాకిరీయే మిగిలింది ఈ ప్రమోషన్ ధర్మమాని !''

విక్టర్ తెల్లబోయాడు

టీ గుటక వేయడం మరచిపోయినవాడిలా పిళ్ళై వైపు చూస్తున్నాడు ఆశ్చర్యంతో.

* * *

## చెక్ మేట్

ఆరుసంవత్సరాలు సునాయాసంగా గడిచిపోయాయి.

పేరివిజన్ జరిగింది.

బోనస్ కూడా లభిస్తోంది.

కంపెనీ క్రొత్తబలం పుంజుకొని చాక చక్యంతో వర్క్ ఆర్డర్లు సంపాదిస్తోంది దేశమంతటా. దాని విజృంభనకి మిగిలిన కంపెనీలు తట్టుకోలేక తోకముడుస్తున్నాయి.

ఇతర కంపెనీ ఉద్యోగస్థులు ఈ కంపెనీ ఉద్యోగాలకి ఎగబడుతున్నారు.

క్వార్టర్ ముందు జీప్ ఆగిన శబ్దానికి శ్యామల ఉలిక్కిపడింది. కాంతారావ్‌ని దిగవిడిచేకా జీప్ ముందుకి దూసికపోయింది.

కాంతారావ్ విసురుగా నడిచేడు ఇంట్లోకి.

బట్టలు మార్చుకోకుండానే సోఫాలో కూలబడ్డాడు, రెండు చేతుల్తోనూ తల పట్టుకుని.

భర్త విచారాన్ని గుర్తించింది శ్యామల.

''ఏం జరిగిందండీ ? ఎందుకలా నీరుకారి పోతున్నారు ?''

''ఇంకా ఏం జరగాలి ? ఈ కంపెనీని నమ్ముకున్నందుకు మంచి శాస్తి జరిగిండి. ఆ దొంగ రాస్కెల్ భామమూర్తి గాడికి నన్ను సూపర్‌సీడ్ చేసూ ప్రమోషనిచ్చేరు.''

''ఎందుకని ?''

''ఎందుకేమిటి? నా ఖర్మ తగలడింది కాబట్టి! వచ్చినప్పట్నుండి చూస్తున్నాను. వెధవ అందరికీ గాలి కొడుతున్నాడు. అప్పుడే అనుకున్నాను, ఎప్పటికైనా వీడు నా కొంప ముంచుతాడని సరిగ్గా అలానే జరిగింది నా కంటే వీడేం ఒరగబెడుతున్నాడని ప్రమోషనిచ్చేరు? మన రోజులు బాగులేవు శ్యామూ! పిచ్చెక్కినట్టవుతోంది నాకు !''

శ్యామల జవాబు చెప్పలేదు

భర్తవైపు నిశితంగా చూసి ఇంట్లోకి నడిచింది.




తిరిగి వాడుకొనుటకు ఆకర్షణీయమైన కన్‌టైనరు.

## అంతరిక్షంలో మిశ్రమలోహ తయారీ!

భూమిపైన చేయడానికి వీలుకాని వినూత్న ప్రయోగాన్ని జపాను శాస్త్రజ్ఞులు అంతరిక్షంలో విజయవంతంగా నిర్వర్తించగలిగారు. సాపేక్ష సాంద్రత సమానంగా లేని కొన్ని లోహములను కరిగించినప్పటికినీ అవి ఒక దానితో మరొకటి కలిసి మిశ్రమంగా మారవు. అయితే భార రహిత స్థితిలో అవి కలిసి క్రొత్త మిశ్రమ లోహములుగా మారగలవు. భార రహితస్థితి అంతరిక్షంలో, రాకెట్ యింజిన్ నుండి విడిపోయిన తరువాత ఏర్పడుతుంది. అటువంటి దశలో, అంతరిక్షంలో యీ ప్రయోగాలు జరిపి క్రొత్త మిశ్రమ లోహములను తయారు చేయడంలో వారు విజయాన్ని సాధించారు.

కవ్వు హోర్లిక్సుతో తిరిగి వచ్చింది.

"మీరేమీ బాధపడనంటే..." అర్థోక్తిలో ఆగిపోయింది.

"ఏమిటి ?"

బీరువా తెర్చి బట్టల అడుగున వెతికి డైరీ తీసుకొచ్చింది.

ఆరేళ్ళ క్రిందట కాంతారావ్ వ్రాసికున్న డైరీ.

శ్రద్ధగా వెతికి ఒక కాగితాన్ని కొద్దిగా మడతపెట్టి కాంతారావ్ ముందు పడేసింది.

"ఇప్పుడెందుకిది ?"

"దాని అవసరం ఇప్పుడే వచ్చింది కనుక! తిరిగొ చదువుకోండి. మీ వర్తమాన స్థితి అర్థమవుతుంది; మనస్తాపం చల్లారుతుంది" లోపలి గదిలోకి వెళ్ళి పోయిందామె భర్తని ఒంటరిగా విడిచిపెట్టి.

కాంతారావ్ తన అక్షరాలని తానే నమ్మలేక పోతున్నాడు. అప్పుడు తన వ్రాత ఎంత కుదురుగా ఉండేది! వరుసలు ముత్యాల సరాల్లా ఎంత ముద్దొను న్నాయి!

కాంతారావ్ ఒళ్ళు తేలికయింది.

మంగళవారం.—

సెప్టెంబర్, పదవతేదీ, డెబ్బయ్‌నాలుగు.

"ఉత్త పుణ్యానికే నాకు ప్రమోషనొచ్చిందని ఒకటే కుళ్ళిపోతున్నాడు గురుమూర్తిగాడు. సర్వీసులో సీనియారిటీ ఉన్నంత మాత్రాన వీడికే ప్రమోషన్ ఇవ్వాలన్న నియమ మెక్కడుంది గనుక! మొన్న ఆదివారం రాత్రి ప్రాజెక్ట్ ఇంజనీర్ నలుగురిలోనూ చెప్పినది వీడి తల కెక్కలేదన్నమాట! వీడి చేతకాని తనానికి ఏడవకుండా మరొడి ప్రగతిచూసి ఓర్వలేక ఏడుస్తున్నాడు. ఈర్ష్య, అసూయ మనిషిని పశువుగా మారుస్తాయట; శ్యామల అంటుంటుంది అప్పుడప్పుడూ.

ఏడ్చుకునే వాళ్ళని ఏడవనీ–దేవుడు వాళ్ళ జీవితాలకి ఏడుపే వ్రాసిపెట్టేడు కాబోలు!! సామర్థ్యం లోపించినప్పుడు ఏ కంపెనీ మాత్రం ఎందుకని గౌరవిస్తుంది, ఎందుకని పేరాజన మిస్తుంది ? ?"

చెళ్ళున కొరడాతో కొట్టినట్టయింది కాంతారావ్‌కి.

వడి వడిగా పరిగెత్తే తనను ఎవరో అకస్మాత్తుగా నిలబెట్టినట్టయింది.

డైరీతో లోపలి గదిలోకి పరిగెత్తేడు భార్యని వెతుక్కుంటూ.


# తల వెంట్రుకలు రాలుటకు కారణము పేలు



పేలను, ఈరులను నశింపజేయుటకు కెంజీ వాడండి సువాసనతోకూడిన పేలనాశిని కెంజ్ హెయిర్ ఆయిల్‌ను వాడి మీ కేశములను కాపాడుకొనండి.

## కెంజ్

పేలనాశిని మందు

దీనిలో ఈరులను నశింపజేయు బెన్‌జోకెయిన్ ఉన్నది




PHARM PRODUCTS

ఫార్మ్ ప్రోడక్ట్స ప్రయివేట్ లిమిటెడ్
ట్రెష్ మెడికల్ కాలేజ్ రోడ్.
తంజావూరు-613 007 తమిళనాడు

వ్యాపార వివరములకు వ్రాయండి.

INI/PPN/114 TEL